# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 23 ఏప్రిల్, 2025 | పేజీలు : 06


## రైతులను మిల్లర్స్ ఇబ్బందులు పెడితే సహించం

### కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/యాదాద్రి** : వలిగొండ మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించి రైతులతో మాట్లాడారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఓపిఎంఎస్‌లో నమోదు చేస్తూ తక్షణం తరలించాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నందున రైతులకు ఇబ్బందులు కలగకూడదని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# భూమి కోసం తెలంగాణలో అనేక ఉద్యమాలు

### గిరిజనుల పోడు భూముల సమస్యలను భూ భారతితో పరిష్కరించాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా భూభారతి చట్టం పనిచేయాలని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం సూచించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం నుండి భూమికోసం తెలంగాణలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని కానీ నేటికీ భూ సమస్యలు తీరలేదని అన్నారు. గతంలో ధరణిలో ఒక సర్వే నెంబర్ లోని కొంత భూమిలో సమస్యలు ఉంటే ఆ సర్వే నెంబర్ లోని పూర్తి విస్తీర్ణాన్ని బ్లాక్ చేయడం జరిగిందని, దీంతో సామాన్య రైతులు తమ అవసరాలకు భూమిని అమ్ముకోకుండా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం ప్రాంతంలోని గిరిజనుల పోడు భూముల సమస్యలను కూడా భూభారతి చట్టంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అప్పీల్ వ్యవస్థ లేకుండా ధరణి నిరంకుశ చట్టంగా మార్చారని ల్,భూభారతిలో అప్పీ ల్ వ్యవస్థ రావడం రైతులు సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉందని వెంటనే సర్వేయర్లను నియమించి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**రైతుల చుట్టం భూభారతి చట్టం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు**

భూభారతి చట్టం రైతుల చుట్టంగా మారిందని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ వి.హనుమంతరావు అన్నారు. 23 సెక్షన్స్ 19 రూల్స్‌తో అతి చిన్న చట్టంగా భూ భారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. మండలాల వారిగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి చట్టంపై అవగాహనా వచ్చేలా చేస్తామన్నారు. మంగళవారం యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రిభువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పగిళ్ళ మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



## సన్నబియ్యం పథకం పేదలకు వరం

**ప్రజాపక్షం/యాదాద్రి** : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి గత నెల 30 ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించి. ఈ పథకాన్ని ఏప్రిల్ 1 తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ హనుమంతురావు, నకిరేకల్ నియోజకవర్గంలోని రామన్నపేట మండలం కేంద్రంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారుల ఇంటికి వెళ్లి వారి ఇంట్లో వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఎంపీ చామల మాట్లాడుతూ గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ కనిపించిన దాఖలాలు లేవు ఇక్కడ చూస్తే ఈ అమ్మ ఉంటున్న గుడిసెను చూస్తూనే అర్థమవుతుంది. బంగారు తెలంగాణ ఎలాగా ఉందో అని గుడిసెలో ఉంటున్న ఆ నిరుపేదలను చూసి వెంటనే ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని కలెక్టర్‌కి చెప్పారు. అలాగే ఆమె ఇద్దరు కొడుకులకు రాజీవ్ వికాస్ పథకాన్ని కూడా వర్తింప చేయాలన్నారు.

## భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట/పెన్‌పహాడ్:** భూ భారతి చట్టం 2025తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్, పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని సత్యగార్డెన్ ఫంక్షన్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్‌లతో కలిసి భూ భారతిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. జిల్లాలోని 23 మండలాల పరిధిలో రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ గత నాలుగున్న సంవత్సరాలుగా ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయని ప్రజలు కలెక్టరేట్ చుట్టు తిరిగిన ఏమి చేయలేకపోయామన్నారు. ఈ భూభారతి చట్టంతో సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించి క్రమబద్ధీకరిస్తామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకే తమ కాంగ్రెస్ ప్రభుత్వం మేధావుల సలహాలు, సూచనలు తీసుకొని భూ భారతిని తీసుకరావడం జరిగిందన్నారు. దీంతో ఏండ్ల తరబడి నుండి పరిష్కారానికి నోచుకోని సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణు మాధవరావు, తహసీల్దార్‌లు శ్యాంసుందర్, లాలు నాయక్, ఎంపిడివో బాలకృష్ణరెడ్డి, వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

### ప్రథమ సంవత్సరంలో సూర్యాపేట జిల్లాకు 26వ స్థానం

### ద్వితీయ సంవత్సరంలో 24వ స్థానం



**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** ఇంటర్ బోర్డు మంగళవారం ప్రకటించిన వార్షిక ఫలితాలలో ఎప్పటిలాగే జిల్లాలో బాలికలదే పైచేయి నిలిచింది. ప్రథమ సంవత్సర ఫలితాలలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో 26వ స్థానం దక్కగా ద్వితీయ సంవత్సరం 24వ స్థానం దక్కింది. రాష్ట్ర స్థాయి ర్యాంకుల్లో బాలబాలికలు మెరుగైన ఫలితాలు సాధించారు. సూర్యాపేట జిల్లాలో మొత్తం 6152 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4133 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. దీంతో జిల్లా ఉత్తీర్ణత శాతం 67.18గా ఉంది. బాలురు 2801 మందికిగాను 1618 మంది ఉత్తీర్ణులు కాగా 57.77శాతం, బాలికలు 3351 మంది పరీక్షలు రాయగా 2515 మంది ఉత్తీర్ణులు కాగా 75.05శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఓకేషనల్ విభాగంలో 1316 మందికిగాను 850 మంది ఉత్తీర్ణులు కాగా 62.23శాతం ఉత్తీర్ణత సాధించారు.

**ప్రభుత్వ కళాశాలల్లో కూడా అత్యుత్తమ ఫలితాలు**

ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులకు పోటీగా అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో కట్ట సారిక 962/1000 మార్కులు సాధించగా బైపిసిలో కె అఖిల 930/1000, కె హర్షిత ఎంపిటిసిలో 901/1000, హెచ్ఈసిలో షాహిన్ 829/1000 మార్కులు సాధించారు. జిల్లా కేంద్రంతో పాటు కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించారు.

**ప్రైవేట్ కళాశాలల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు**

జిల్లా కేంద్రంతో పాటు కోదాడ, హుజూర్ నగర్‌లలో ఉన్న ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకుల పంట పండించారు. జిల్లా కేంద్రంలోని ప్రతిభ, జయ, నారాయణ, శ్రీనిధి, భవిత, సాయిగౌతమి కళాశాలల విద్యార్థుల ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో రాష్ట్ర స్థాయి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

## తడిసిన ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/మునగాల:** ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు ధాన్యం తడవడంతో ధాన్యంను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు, సామాజిక కార్యకర్త షేక్ రంజాన్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించి చేతికొచ్చిన ధాన్యంను అరబెడుతుండగా ఒక్కసారిగా ఆకాల వర్షం రావడంతో ధాన్యం మొత్తం తడిసిందని రైతులు వాపోయారు. వేల రూపాయలు పెట్టుబడిపెట్టి తీరా చేతికొచ్చే సమయంలో వర్షం రావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తడిసిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

## సిపిఐ భువనగిరి పట్టణ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి పట్టణ 3వ మహాసభలో సిపిఐ పట్టణ కార్యదర్శిగా పుట్ట రమేష్ సహాయ కార్యదర్శిగా చింతల మల్లేశంలు ఏకగ్రీవంగా ఎన్నికైనరు. సమితి సభ్యులుగా దాసరి లక్ష్మయ్య, చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి, చోప్పరి సత్తయ్య, షర్ఫుద్దీన్, ఎండి బాబా, ఎస్కే అమీర్, వస్తుపుల అభిలాష్, దాసరి మారయ్య, గుజ్జ సత్యనారాయణ, కోరే సామేల్ మహాసభలో ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన పట్టణ సమితి భువనగిరి పట్టణంలో పార్టీని విస్తృత పరచాలని ప్రజా సమస్యలపై ముఖ్యంగా ఇంటి పట్టలు సాధించుకునేంత వరకు ఆందోళనలు నిర్వహించాలని మహాసభలో తీర్మానించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ప్రజాపక్షం/చండూరు:** పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్ వైజర్ యాదమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని పుల్లెంల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు , గర్భిణీలు,బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ , పంచాయితీ కార్యదర్శి ప్రభు వర్ధన్ రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం హైమావతి, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మీ, లక్ష్మీ, ధనలక్ష్మీ, ఎఎన్ఎం మంజుల, విబికె లక్ష్మీ , ఆశ వర్కర్లు తదితరులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గేదే మృతి

**ప్రజాపక్షం/వేములపల్లి;** మండల కేంద్రానికి చెందిన పాడి రైతు పాల్వాయి ఇద్దమ్మ గేద రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మరణించింది నల్లగొండ నుండి మిర్యాలగూడ వైపుగా వెళ్తున్న టీఎస్ 08 హెచ్ జడ్ 9845 నెంబర్ గల కారు అతివేగంగా వచ్చి మేతకు వెళ్తున్న గేదెను గుద్దడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పాడి రైతు ఇద్దమ్మ విలపించారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం




**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, జిల్లా నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద పలుగు తండాలో జై భీమ్ జై బాపు జై సంవిధానం కార్యక్రమాన్ని వారు ప్రారంభిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి సంక్షే మం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బద్దం వాదేవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఎండి అక్బర్, నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి, రవి, రాజేందర్ నాయక్, రాహుల్ నాయక్, రాజు నాయక్, వినోద్ నాయక్, బిక్కు నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండ పట్టణంలోని 3వ వార్డు లెప్రసీ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి అన్నారు.మంగళవారం లెప్రసీ కాలనీలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రారంభం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాలనీలో పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం జరుగుతుందని తెలిపారు. లెప్రసీ కాలనీ పేరు తొలగించి కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి పేరుతో ఈ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడి కాలనీవాసుల మనోభావాలను దెబ్బ తినకుండా కాలనీ పేరు మార్పు సంబంధించి ప్రజలంతా మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం సమర్పించాలని సూచించారు. యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వార్డు ఇంచార్జ్ గాలి నాగరాజు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తన కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నేతల సహకారంతో కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుండెబోయిన యాదయ్య, బోగరి బిక్షం, చంద్రయ్య, లింగయ్య, అనిల్, కొమ్ము జానీ కాశి, దేవా, రాజు ,సైదులు, స్థానిక కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని పేదలందరికీ ఆత్మీయ భరోసా అందించాలి



**ప్రజాపక్షం/వేములపల్లి:** ఆత్మీయ భరోసాపథకం కింద భూమిలేని పేదలందరికీ రూ.12,500లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐలయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నీ ఈ సంవత్సరం బడ్జెట్లో నిదులు తగ్గిస్తూ వస్తున్నారన్నారు.సంవత్సరానికి 2,5 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సిన నిధులను 2025 సంవత్సరానికి గాను కేవలం 73వేల కోట్లు మాత్రమే కేటాయించారనీ వంద రోజులు జరగవలసిన కరువు పనులు సగం రోజులు కూడా జరుగడం లేదన్నారు. ప్రతికూలికి 307 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 100 నుంచి 200 రూపాయలు మాత్రమే ఇస్తున్నారనీఅవి కూడా గత సంవత్సరం 25 వేల కోట్లు బకాయి ఉన్నాయని ఈ సంవత్సరం పనులు ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇంతవరకు పైసా కూడా కూలీలకు పడలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, జిల్లా సహాయ కార్యదర్శి పెంట మల్ల సుకన్య, ఉపాధి కూలీల సంఘం గ్రామ అధ్యక్షులు బొంత పుల్లయ్య కార్యదర్శి బంటు పద్మ నాయకులు బొడ్డు పద్మ. పల్లపు రాములు .కోల లచ్చయ్య. మచ్చ అంజయ్య. గడ్డం యుగంధర్. బంటు శ్రీను. పి వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ కేంద్రాన్ని సందర్శించిన డిటి నీలిమ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక పిఏసిఎస్ కేంద్రాన్ని మంగళవారం డిప్యూటి తహశీల్దార్ నీలిమి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోస పోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు తేమ శాతం లేకుండా తీసుకురావాలని సూచించారు. అనంతరం కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో క్రాంతికుమార్, సిఈవో నాగయ్య, బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ప్రగతిపై చర్చించాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ(దామరచర్ల):** విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి రెండు మాసములకు ఒకసారి పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరై విద్యార్థుల ప్రగతిపై చర్చించాలని మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దిరావత్ బుజ్జి లింగా నాయక్ లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్లేపల్లి లో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతి పత్రం పంపిణీ చేసి తల్లిదండ్రులు తరచుగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై సమీక్షించి ఉపాధ్యాయులకు సూచనలు చేయాలని తెలిపారు. పాఠశాలలో నెలకొల్పబడిన మౌలిక సదుపాయాలు డిజిటల్ తరగతులు,కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించుకుని గుణాత్మక విద్య అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధీరావత్ శారద పాచూ నాయక్ , గ్రామ కార్యదర్శి విజయ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గొబ్బూరి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు

## ఫ్రాన్సిస్ చిత్రపటానికి నివాళులు



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** రోమన్ క్యాథలిక్ మత పెద్ద, బిషప్ ఫోఫ్ ఫ్రాన్సిస్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతాపం తెలిపారు. మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఫోఫ్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, నల్లగొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి,మాజీ ఎంపీపీ మనిమద్దె సుమన్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## జగిని టెక్స్‌టైల్స్ చలివేంద్రం ప్రారంభం

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** శ్రీ జగిని టెక్స్ టైల్స్ ,జగిని దంత వైద్య శాల సంయుక్తగా నిర్వహిస్తున్న చలివేం ద్రాన్ని ఈ రోజు హెడ్ క్వార్టర్ ముందు అడిషనల్ ఎస్పి రమేష్ ప్రారంభించారు.అడిషనల్ ఎస్పి మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల,మా ఆఫీస్ ప్రాంగణం లో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయటం,ట్రాఫిక్ నియంత్రణ కొరకు రోడ్డు బ్యారీకెట్స్ కూడా ఏర్పాటు వారి సేవల గురించి హర్షం వ్యక్తపరుస్తు అభినందనించారు.జగిని టెక్స్ టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళలో పదకొండు చలివేందర్రంలు నిర్వహిస్తున్నమని మరియు ఇతర సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.మా జగిని దంత వైద్య శాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తునమని తెలిపారు.ఈ కార్యక్రమం లో టూ టౌన్ ఎస్ఐ సైదులు ఆర్ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,రవి,వెంకన్న,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.





## యువత వ్యాపార రంగాలలో రాణించాలి

**ప్రజాపక్షం/భువనగిరి** : భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో క్లాసిక్ హ్యాండ్లూంస్ అండ్ హ్యాండీ క్రాఫట్స్‌ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు నాణ్యమైన వస్తువు ప్రజలుకు అందుబాటులో ఉండే విధంగా చూడాలి అని తెలిపారు. యువత వ్యాపార రంగాలలో ముందుకు రావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి ఆవేస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, అవైస్ చిస్తీ, మొహమ్మద్ షా అలాం, వాసీమ్, ఒమార్ ఈరాపాక నర్సింహా తదితరులు పాల్గున్నారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : అకాల వర్షం కురవడంతో భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో మంగళవారం కురిసిన వర్షంతో ఐకెపి సెంటర్లో ఉన్న వారి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ధాన్యం కేంద్రంలో రైతులు కొనుగోలు చేయడానికి ఆరవబోశారు సాయంత్రం ఒక్కసారిగా అకాల వర్షం రావడంతో ఆరబోసిన సుమారు 50 మంది రైతుల ధాన్యం మొత్తం తడిసి ముద్దయ్యాయి. కాంటా చేసిన బస్తాలు సైతం తడిసాయి వడ్ల మీది కప్పిన కవర్లు ఈదురు గాలులకు వడ్ల కుప్పలపై కవర్లు ఎగిరిపోవడంతో పూర్తిస్థాయిలో తడిచాయి.

## రెడ్డి సేవా సమితి చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** ప్రజల దాహర్తి తీర్చడం కోసం ప్రతి ఏడాది వేసవిలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వెంకటరాజారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని టి టి డి కళ్యాణ మండపం దగ్గర రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రం ప్రారంభనికి ఆయన తో పాటు రెడ్డి సేవా సమితి జిల్లా మాజీ కోశాధికారి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని ఏండ్లు గా వివిధ సామాజిక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి జిల్లా కమిటీ, మహిళా కమిటీ, యువ, పట్టణ, మండల కమిటీ సభ్యులు హాజరయ్యారు.



# ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఉత్తీర్ణత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** గత మార్చి 2025లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల మంగళవారం ప్రకటించిన ఫలితాలలో మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల, జ్యోతిరావు పూలే, మోడల్ కళాశాల విద్యార్థు ఉత్తమ ఫలితాలు సాధించారు. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 125 మంది విద్యార్థులు మొదటి సంవత్సరానికి పరీక్షకు హాజరుకాగా 66 మంది ఉత్తీర్ణతో 53 శాతం, ద్వితీయ సంవత్సరం 121 మంది విద్యార్థులకు గాను 93 మంది ఉత్తీర్ణతతో 77 శాతం ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న వై భావన ఎంపీసీలో 982, కే.పూజిత, బీపీసీలో 904, పి.దివ్య, సీఈసీలో 853, ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ డి.నవ్య, కే.భాను శ్రీలు 440, బిపిసి పి శాంతి 423, సీఈసీ ఆర్ లక్ష్మి ప్రసన్న 448 మార్కులు సాధించారు. మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 38 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 32 మంది విద్యార్థులు పాస్ అయ్యి 82 శాతం, బైపీసీలో 10 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 8 మంది పాస్ అయ్యి 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ విద్యార్థులలో 27 మంది పరీక్షకు హాజరుకాగా 26 మంది పాస్ అయ్యి 96 శాతం ఉత్తీర్ణత, బైపీసీలు ఆరుగురు పరీక్షకు హాజరుకాగా 100శాతం ఉత్తీర్ణత సాధించారు, ప్రథమ సంవత్సరం ఎంపీసి డి సిద్దు 440, బైపిసి ఏ.భరత్ కుమార్ 377, ద్వితీయ సంవత్సరం ఎంపీసీ బి.గణేష్ కుమార్ 962, బైపిసి డి శివ కేశవులు 944 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులలో ప్రథమ సంవత్సరం 62 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 38 మంది పాస్ అయ్యి 61 శాతం ద్వితీయ సంవత్సరం 98 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 70 మంది పాసై 71శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ ఎం. దీపిక 933 బైపిసికి శ్రుతి 907 మార్కులు సాధించినట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫ లితాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులకు కళాశాలల ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి నాయకుల సమావేశం

**ప్రజాపక్షం/భువనగిరి** : భారతీయ జనతా పార్టీ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా కార్యక్రమ కో కన్వీనర్ పన్నాల చంద్రశేఖర్ స్థానిక ఎస్.వి హాల్లో జిల్లా సదస్సు (సెమినార్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి కమిషన్ మెంబర్ తాళ్ళోజు ఆచారి పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడించరాణి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రధానమంత్రిగా ఉన్న నెహ్రూ సొంతంగా వాళ్లకు వాళ్లే భారతరత్న ప్రకటించుకున్నారు. రాజ్యాంగ నిర్మాతల్లో ఒకరైనటువంటి అంబేద్కర్‌ని ఇవ్వకుండా అవమానాలకు గురి చేసిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం అదే పార్లమెంట్ సెంట్రల్ హాల్ ఆయన చిత్రపటాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగిందని చెప్పారు. ఇది భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ కి ఇచ్చే గౌరవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బలరాం, ఉగా దేవేందర్, పట్నం కపిల్, రాళ్ల బండి కృష్ణ చారి, మంగు నరసింహారావు' దయ్యాల కుమారస్వామి బట్టు క్రాంతి, మల్లికార్జున్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పై సంవత్సర కాలంలోనే వ్యతిరేకత




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి సంవత్సర కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని, ప్రజలంతా మళ్ళీ సీఎంగా కేసీఆర్‌ని చూడాలి అనుకుంటున్నారని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఈ నెల 27వ తేదీన జరగబోయే ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యడానికి యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భువనగిరి మండలశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి దాదాపు పది నుండి 12,000 మంది సభకు తీసుకెళ్లాలని దానికి సంబంధించిన ఏర్పాట్ల కోసమే ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీలు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, బల్మూరి మధుసూదన్ రెడ్డి, పుట్ట విరేష్ యాదవ్ పాల్గొన్నారు.

# రజక సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేరాల ప్రకాష్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** ః రజక సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోచంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు చేరాల ప్రకాష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి మంగళవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలను అప్పగించినందుకుగాను రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఇంటర్‌లో పిఎం శ్రీమోడల్ స్కూల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ


**ప్రజాపక్షం/గుండాల:** మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పిఎం శ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ద్వితియ సంవత్సరం బైపిసిలో నీరటి బ్యూలా 959, పురుగుల అక్షయ 930 మార్కులు, ద్వితియ సంవత్సరం ఎంపిసిలో శివరాత్రి పూజ 954, అవిశెట్టి నందిని 930 మార్కులు, ద్వితియ సంవత్సరం సీఈసీలో కల్వల వైష్ణవి 934, పూదరి శృతి 819 మార్కులు, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో జినుకల అక్షయ 439, వైష్ణవి 394, బైపిసి ప్రథమ సంవత్సరంలో అన్నెపర్తి శ్రీజ 409, రావుల రేవతి 358, సిఈసి ప్రథమ సంవత్సరంలో మహేష్ 404, ప్రవళిక 344 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ జి. రాము, అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన సాయి ప్రియ, దివ్యశ్రీ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మంగళవారం వెలువడిన ఇంటర్ మీడియట్ ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన బొడ్డు పల్లి రాములు ధనమ్మ దంపతుల కుమార్తె బొడ్డుపల్లి సాయిప్రియ ద్వితియ సంవత్సరం ఎంపిసి విభాగంలో 971 మార్కులను, చెలమల మల్లేష్ నాగమణి దంపతుల కుమార్తె చెలమల దివ్యశ్రీ ద్వితియ సంవత్సరం ఎంపిసి విభాగంలో 970 మార్కులను సాధించి ప్రతిభ కనబరిచారు. మంచి మార్కులు సాధించడంతో ఈ విద్యార్థులను వారి తల్లిదండ్రులు, కాలనీ వాసులు అభినందించారు.

## బైపిసిలో కల్లెట్ల వెంకటేష్ సత్తా



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు పట్టణానికి చెందిన కల్లెట్ల బిక్షం కుమారుడు కల్లెట్ల వెంకటేష్ ఇంటర్ బైపిసి చదివి 961 మార్కులతో సత్తాచాటారు. చండూరులోని డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో చదివి బైపిసి విభాగంలో కళాశాల టాపర్‌గా నిలిచారు. పేదరిక కుటుంబంలో పుట్టిన కల్లెట్ల వెంకటేష్ చదువుపై ఆసక్తి పెంచుకొని పట్టుదలతో చదివాడు. భవిష్యత్తులో డాక్టర్ కావాలన్నదే తన సంకల్పం అని ధీమా వ్యక్తం చేశారు. వెంకటేష్‌ను పలువురు అభినందించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థినీల ప్రతిభ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో మర్రిగూడ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. సోమవారం వెలువడిన ఫలితాలలో వట్టిపల్లి గ్రామానికి చెందిన జంపాల తేజశ్రీ, తండ్రి చనిపోవడంతో తల్లి తోడ్పాటుతో ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ లో973/1000. మార్కులు సాధించింది. కేబి పల్లి గ్రామానికి చెందిన శ్రావ్య ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో,950/1000. మార్కులు సాధించి న ఇరువురిని కళాశాల ప్రిన్సిపాల్ స్వరూపారాణి, అధ్యాపకులు, అభినందించారు. ఫస్ట్ ఇయర్లో 75 పాస్, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణులయ్యారు.

# కానిస్టేబుల్ రాంబాబు కుటుంబానికి పోలీస్‌శాఖ అండ

## రోడ్డు ప్రమాదంలో రాంబాబు మృతి బాధాకరం

## సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా

**ప్రజాపక్షం/మునగాల:** కానిస్టేబుల్ రాంబాబు మృతి చాల బాధకరమని, రాంబాబు కుటుంబాన్ని పోలీస్‌శాఖ అన్ని విధాలుగా ఆదుకుంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా అన్నారు. సోమవారం రాత్రి మునగాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముకుందాపురం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ రాంబాబు బౌతికదేహంపై సూర్యాపేట ప్రభుత్వాసుపత్రినందు పూలమాలలువేసి నివాళులర్పించారు. రాంబాబు మృతి చెందడం చాల బాధకరమని, రాంబాబు దహన సంస్కారాలకు నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ ద్వారా అన్ని విధాల ఆదుకుంటుందని, ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా, పోలీస్‌శాఖ ద్వారా రావాల్సిన అన్ని రకాల ఆర్థిక తోడ్పాట్లను ప్రభుత్వ సహాయంతో అందించే కారుణ్య నియామక ఉద్యోగం త్వరగా వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. పోలీస్ సిబ్బంది విధులు నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని, విధులలో అలసిపోతే కాస్త విశ్రాంతి తీసుకోవాలని, విశ్రాంత అనంతరం ప్రయాణాలు చేయడం మంచిదని అన్నారు. రాత్రివేళ సొంత వాహనాలపై ప్రయాణం చేయకపోవడం మంచిందన్నారు. పోలీస్ సిబ్బంది అందరూ సాలరి బ్యాంకు అకౌంట్‌కు పోలీస్ సాలరి ప్యాకేజీ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, సూర్యాపేట పట్టణ సిఐ వీరరాఘవులు, పోలీస్‌సంఘం అధ్యక్షులు రామచందర్‌గౌడ్, మునగాల ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



**అశ్రునయానాల మధ్య కానిస్టేబుల్ రాంబాబు అంత్యక్రియలు**

మంగళవారం మద్యాహ్నం రాంబాబు మృతదేహన్ని మండల కేంద్రంలోని రాంబాబు నివాసానికి తీసుకరాగా గ్రామం మొత్తం ప్రజలు రాంబాబును చూసేందుకు తరలివచ్చారు. రాంబాబు కుటుంబాన్ని చూసి ప్రతి ఒక్కరు కన్నీంటి పర్యంతమయ్యారు. అనంతరం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అంతిమయాత్ర నిర్వహించి పోలీస్ అధికార లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.



# ఐకెపి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండల కేంద్రంలోని పిఎసిఎస్ అనాజిపూరం గ్రామంలోని ఐకెపి కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. అక్కడికి ధాన్యం తెచ్చిన రైతులతో ఆయన మాట్లాడారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు నిర్వహకులు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయాలని ఆదేశించారు. దీంట్లో జాప్యం జరిగితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవరావు, తహసీల్దార్ ధరావత్ లాలు నాయక్, విఓ అన్నమేరి, వివోఏ ధనలక్ష్మి , కార్యదర్శి ఎల్ శిరీష పాల్గొన్నారు.



# పోషణ పక్షం

**ప్రజా పక్షం/వేములపల్లి:** మండలం లో రావులపెంట 3 అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం చివరి రోజులో భాగంగా ఈసిసిఈ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని మాట్లాడుతూ పిల్లలు తల్లులు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు సమతుల పౌష్టికాహారం తీసుకోవాలని ,మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేందానికి పంపించాలనిఅన్నారు , అంగన్వాడీ కేందంలో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య మరియు యూకేజీ,ఎల్కేజీ పాఠాలు నేర్పిస్తారని తల్లులకు వివరించారు. 5 సం,,పిల్లలకు అసెస్మెంట్ కార్డ్స్ ఇచ్చారు ,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, ఆయా అనిత, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో కొండమల్లేపల్లి గురుకుల విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే, ఎస్సి, ఎస్టి బాలికల గురుకుల కళాశాల, శ్రీ క్రాంతి జూనియర్ ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. మహాత్మా జ్యోతి బా పూలే కళాశాలలో శైలజ ద్వితియ సంవత్సరం బైపిసి లో 989 మార్కులను, హేమలత ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 988 మార్కులను, జ్యోత్స్న ద్వితియ సంవత్సరం సిఈసిలో 967 మార్కులను, జ్ఞానేశ్వరి ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 442 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపాల్ మల్లేశ్వరి తెలిపారు. ఎస్సి బాలికల గురుకుల కళాశాలలో ద్వితియ సంవత్సరం బైపిసిలో ఇందూ 986 మార్కులను, సరిత 986 మార్కులను, ద్వితియ సంవత్సరం ఎంపిసిలో రక్షిత 976 మార్కులను, ప్రవళిక 974 మార్కులను, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో స్వాతి 456 మార్కులను, ప్రథమ సంవత్సరం బైపిసిలో రచన 436 మార్కులను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శౌరీలు తెలిపారు. ఎస్సి బాలికల గురుకుల కళాశాలలో ద్వితియ సంవత్సరం ఎంపిసిలు నవ్య 933 మార్కులను, ద్వితియ సంవత్సరం బైపిసిలో అనుష 895 మార్కులను, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో హన్సిక 436 మార్కులను, ప్రథమ సంవత్సరం బైపిసిలో శిరిష 418 మార్కులను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శారధ తెలిపారు. శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో ద్వితియ సంవత్సరం ఎంపిసిలో డి. శివ సాయికుమార్‌రెడ్డి 917 మార్కులను, ద్వితియ సంవత్సరం బైపిసిలో కే. అనుష 905 మార్కులను, ద్వితియ సంవత్సరం సిఈసిలో కే. సాయి 909 మార్కులను, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో పి. రాజు 426 మార్కులను సాధించి ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన ఆయా కళాశాలల విద్యార్థులను ఆ కళాశాలల ప్రిన్సిపాల్‌లు అభినందించారు.

# పేదల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటం

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య

**ప్రజాపక్షం/చండూరు:** పేద ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యుడు , చండూరు ఏఎంసి డైరెక్టర్ నల్పరాజు రామలింగయ్య అన్నారు. మంగళవారం చండూరులోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మా భవనంలో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైయారు. ఈ సందర్భంగా రామలింగయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామ శాఖ మహా సభలు జరుపుకోవాలని ,అన్ని గ్రామాలలో సిపిఐ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు సూచించారు. మే12 జరుగు మండల మహాసభ ఉత్సాహ భరిత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాలలో పోటి చేయుటకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ , మండల పార్టీ సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు , వెంకటే శం , వెంకటేశ్ ,దోటి వెంకన్న, వెంకటేశం ,జెల్ల శ్రీను, సిహెచ్ ఊషయ్య, నాయకులు పల్లె శంకర య్య , శివర్ల లింగస్వామి, పల్లె నర్సింహ్మా , పరమేష్ ఉన్నారు.



# బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వాసుదేవ్

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** మండలం పరిధిలోని ఎల్లారెడ్డి గూడెం గ్రామానికి చెందిన మేడి వాసుదేవ్‌ను రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాలనుసారం బహుజన సమాజ్ పార్టీ నల్లగోండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈసందర్భంగా వాసుదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నర్సరీ పరిశీలన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని వాటర్ ట్యాంక్‌తండాలో గల నర్సరీలో మొక్కల పెంపకాన్ని ఎంపీడీవో శేషగిరిశర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొక్కల పెంపకం లక్ష్యం 8వేల మొక్కలన్నారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. జూన్ నెలలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంబించడం జరుగుతుందన్నారు.



# అంగన్‌వాడీలో గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం/దేవరకొండ;** పోషణ పక్షంలో భాగంగా మంగళవారం దేవరకొండ మండల పరిధిలోని చీమలకుంటతండా, ముదిగొండ, రత్యతండా, గొట్టిముక్కల, షేర్‌పల్లితండా అంగన్‌వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు , మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రానికి పంపించాలని అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్య సృజనాత్మకత, సంసిద్ధత, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పిల్లలకు మేధోశక్తి పెంపొందించుటకు ప్రిస్కూల్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సూపర్‌వైజర్ చిట్టేమ్మ, అంగన్‌వాడీ టీచర్లు విజిత, రమణ, కైక, సుజాత, పద్మ, శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే రోగ నివారణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పోషకాహారం తీసుకోవడం ద్వారా రోగ నివారణ సాధ్యమవుతుందని ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. మంగళవారం పోషణపక్షం కార్యక్రమంలో బాగంగా చిల్లాపురం అంగన్‌వాడి కేంద్రంలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు తల్లిపాలను, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో రమేష్, సూపర్‌వైజర్ వాణి, గ్రామ కార్యదర్శి జ్యోతి, అంగన్‌వాడి టీచర్లు బుజ్జి, నాగలక్ష్మి , హెల్పర్లు ద్వాలి, ఆశా మంగమ్మ పాల్గొన్నారు.



## ఇంటర్‌లో డిండి గురుకుల విద్యార్థినిల ప్రభంజనం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీలు మంగళవారం వెలువడిన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజయకేతనం ఎగరవేశారు. పాస్ పర్సంటేజ్ ప్రథమ సంవత్సరం 83 శాతం, ద్వితియ సంవత్సరం 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితియ సంవత్సరం బైపిసిలో బి. శృతి 983, మనీషా 981 మార్కులు, ఎంపిసిలో మానస 979, శ్రీవాణి 972 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో సన్నీ 446, అనుష 438 మార్కులు, బైపిసిలో అంకిత 419, సబిత 417 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపాల్ శిరీష, అధ్యాపక బృందం అభినందించారు.

## ఇంటర్‌లో 20 స్థానంలో గద్వాల జిల్లా

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** ఇంటర్మీడియట్ పరీశ్రీ ఫలితాలో జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. 68.07 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో 20 స్థానంలో నిలిచారు. గత ఏడాది 63 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో 23 స్థానంలో నిలవగా, ఈ ఏడాది అయిదు శాతం ఉత్తీర్ణత పెరిగి 20వ స్థానంలో నిలిచింది. మార్చి 5 నుంచి మార్చి 23వ తేదీ వరకు జిల్లాలోని 14 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 6,223 మంది విద్యార్థులు హాజరుగా కాగా వారిలో 3,881 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో బాలు రు 1331 మంది 756(56.8) బాలికలు 1632 మంది హాజరుకాగా 1261 (77. 27శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. మొదటి సంవత్పరంలో 1,465 మంది బాలుర హాజరు కాగా 645 మంది (44.03%) 1795 బాలికలను గాను 1219 మంది(67.91%) ఉతీర్ణత సాధించారు.

# ధాన్యానికి నిప్పంటించి...

### రోడ్డెక్కి ధర్నాకు దిగిన అన్నదాతలు

### ధాన్యం కొనుగోలు చేయకపోవడంపై ఆగ్రహం





**ప్రజాపక్షం/చివ్వెంల:** మండలంలోని గుర్రంతండా ఐకెపి కేంద్రంలో గత 15రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహంతో మంగళవారం రైతులు తమ వరి ధాన్యం కుప్పలకు నిప్పంటించి సూర్యాపేటదంతాల పల్లి ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. రహదారిపై రాకపోకలు నిలిచేందుకు కంప చెట్లు వేసి బైటాయించారు. దీంతో వందలాది వాహనాలు ఎక్కడిక్కడ నిలిచిపోయాయి. ధాన్యం కొనుగోలు కేంద్రంలో 3వేల బస్తాలకు పైగా ధాన్యం ఉండగా ఎగుమతి కాక అక్కడే నిల్వ ఉండడంతో నిర్వహకులు కాంటాలు వేయడం లేదని రైతులు వాపోయారు. మిల్లులకు పంపించాల్సిన ధాన్యాన్ని 4రోజులుగా అక్కడే ఉండిపోయిందని చెప్పారు. రైతుల ఆందోళన తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రైతులకు నచ్చచెప్పి ధర్నాను విరమింప చేసేందుకు ప్రయత్నించారు. ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రానికి వచ్చి సూర్యాపేటకు తిరిగి వస్తున్నా మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అక్కడి నుండి వెళ్లిపోతు రైతులను పట్టించుకోకపోవడంపై ఆగ్రహించిన రైతులు అతన్ని అడ్డుకున్నారు. తాము రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే వెళ్లిపోవడం ఏంటని ప్రశ్నించారు. దీంతో ఆయన తన వాహనం దిగి రైతుల ఆందోళనకు మద్దతు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి కొనుగోళ్లు జరిగేలా చూడాలని ఆదేశించారు.

# ఆ మండలానికి తహసీల్దార్ లేరంటా..

### జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులను నియమించాలి



**ప్రజాపక్షం/చందంపేట:** నల్గొండ జిల్లా చందంపేట మండలం ఎప్పుడు రద్దీగా ఉండే మండల తహశీల్దార్ కార్యాలయంలో మాత్రం తహశీల్దార్, ఆర్ ఇద్దరు లేని పరిస్థితి నెలకొంది. మండలంలో విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ పెద్దవూరకు ట్రాన్స్‌ఫర్ అయ్యి వెళ్ళిపోవడంతో గత కొంత కాలం నుండి చందంపేట మండల డిప్యూటి తహశీల్దార్‌గా గోవర్ధన్‌రెడ్డి ఇంచార్జీగా విధులు నిర్వహిస్తున్న పరిస్థితి నెలకొనడంతో ఆర్ఐ చేసే పనులన్ని మండల అధికారులు చేస్తున్నారని నెల గడుస్తున్న మండలానికి తహశీల్దార్, ఆర్ఐలను నియమించకపోవడంతో మండల ప్రజలు వివిధ పనుల నిమిత్తం త్రీవ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత ఏడు సంవత్సరాల క్రితం మండలంలో పనిచేసిన అధికారులు ఇష్టానుసారంగా భూముల రికార్డులు మార్చి భూమి పాస్ పుస్తకాలపై డబ్బులు ఇస్తే ఎక్కవ ఎకరాలు రాసి భూమి పాసు బుక్కులు చేతుల్లో పెట్టేవారని రైతు బంధు కోసం రాబందుల్లా అప్పటి అధికారుల వ్యవహించారని, ధరణి రావడంతో రికార్డులు మార్చిన పట్టాలతో పాటు సొంత భూములను కూడా కొల్పొయిన పరిస్థితి రైతులదని వాపోయారు. ఇప్పటికే మండలంలోని రైతులు పెద్ద ఎత్తున తమ భూములను కొల్పొయారని మండలంలో తహశీల్దార్ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే మండలానికి తహశీల్దార్, ఆర్ఐలను జిల్లా కలెక్టర్ స్పందించి నియమించాలని భూముల విషయంలో ఇప్పటికే ఆ మండలంలో కొన్ని గ్రామాల రైతులు గందరగోళంలో ఉన్నారని, సోమవారం మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ భూ భారతిపై అవగాహన సదస్సు ఉందని తెలిసి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు తమ భూముల సమస్యలను పరిష్కరిస్తారనే ఉద్దేశ్యంతో సదస్సుకు వచ్చారని రైతులు తెలిపారు. తమ సమస్యలను మండలంలో తహశీల్దార్‌కు విన్నవించుకుందామంటే తహశీల్దార్ లేకపోవడంతో రైతులు తీవ్ర నీరాశ చెందుతున్నారని తక్షణమే మండలానికి తహశీల్దార్, ఆర్ఐ అధికారులను నియమించాలని కలెక్టర్‌ను రైతులు, ప్రజలు కోరుతున్నారు.



## బలవర్ధక ఆహారం తప్పనిసరి

**ప్రజాపక్షం/డిండి:** ప్రభుత్వ అంగన్‌వాడీ సెంటర్‌లలో ప్రతి తల్లి బిడ్డకు బలవర్ధక ఆహారం అందించి ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేణుక సూచించారు. మంగళవారం డిండి మండంలోని చెరుకుపల్లి 1, డిండి 2 అంగన్‌వాడీ సెంటర్లో పోషణ పక్షం ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా సెక్టార్ సూపర్‌వైజర్ మాదిరెడ్డి రేణక హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లో పూర్వ ప్రాథమిక దశ పూర్తి చేసుకున్న చిన్నారులతో వారు నేర్చుకున్న అభివృద్దులను తెలిపారు. తల్లిదండ్రులకు పోషకాహారం గురించి వివరించి అసెస్మెంట్ కార్డులు ఇవ్వడం , గర్భిణి స్త్రీలు తీసుకోవాల్సిన ఆహారం జాగ్రత్తలను, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పార్వతమ్మ, భారతి, పార్వతి, సత్యవాణి, చంద్రకళ, లావణ్య, ఏఎన్ఎం రుక్సానా, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ బహిరంగ సభ విజయవంతం చేయాలి



**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** ఈనెల 27వ తేదీ వరంగల్ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ నల్లగొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు.. విస్తృతంగా పర్యటించి, గ్రామాలలో గోడ పత్రికలు విడుదలచేశారు.ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజీతొత్సవ వరంగల్ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావడానికి సిద్ధంగా ఉన్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని కాంగ్రెస్ పాలనపై ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగావున్నారని ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధిచెపుతారని అన్నారు.అదేవిదంగా విద్యార్థి విభాగం నాయకులు బొమ్మరబోయిన నాగార్జున విద్యార్థి నాయకులతో కలిసి వరంగల్ సభను విజయవంతం చేయాలనీ కోరారు. మాజీ ఎంపిపి నారబోయిన బిక్షం ,నల్గొండ మాజీ జెడ్‌పిటిసి తుమ్మల రాధ లింగస్వామి , మాజీ సర్పంచ్ సైదులు, గోపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## భూమికి న్యాయం ప్రజలకు భరోసా, భూ భారతి చట్టం

**ప్రజాపక్షం/ఎర్రవల్లిః** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి ఆర్ఓఆర్ చట్టం, భూ వివాదాలను సత్వరంగా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ తెలిపారు. మంగళవారం ఇటిక్యాల మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన భూభారతి చట్టం 2025పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు భూ వివాదాలు లేకుండా, రైతులకు భూమిపై పూర్తి యాజమన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల తహసిల్దార్ వీర భద్రప్ప మార్కెట్ యార్డ్, చైర్మన్ దొడ్డప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్, ఎంపీడీవో అజార్ మొహినుద్దీన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన కోళ్లను పూడ్చాలి

**ప్రజాపక్షం/ఉండవెల్లిః** పౌల్ట్రీ ఫారంలో చనిపోయిన కోళ్లను భూమిలో పూచి సున్నం వేసి కప్పలని ఉండవెల్లి పశు వైద్యాధికారి శీరిష ఒక ప్రకటన తెలిపారు. మంగళవారం అల్లంపూర్ చౌరసాల్లో ఉత్తరప్రదేశ్ కోళ్ల ఫారంలో కోళ్లు చనిపోవడం వలన బర్డ్ ప్లూ ప్రభావంతో చనిపోయినట్లు స్థానికుల సమాచారం నిమిత్తం పశువైద్యాధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి చనిపోయిన కోళ్ళను బర్డ్ ఫ్లూ సంబంధించినవి కావు అని తెలపడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు చనిపోయిన కోళ్లను అంటి పెట్టేతే దుర్వాసన వస్తుందని కాల్చకుండా పూడ్చాలని సమంత యజమానులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహించి పౌల్ట్రీ ఫారం యజమానులపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఉత్తర ఫుడ్స్, ప్రభావం వలన సమీబాగ్ గ్రామాల్లోని కుటుంబాలు ఆ దుర్వాసనకు ఉండలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు సంబంధిత అధికారులకు తెలిపారు. ఇప్పటికైనా పోలీసు రెవెన్యూ వైద్యాధికారులు సమీప నివాసంలో ఉన్న కుటుంబాల్లోని సభ్యులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని పశువైద్యాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి సిబ్బంది రమణమ్మ గోపాలు మద్దిలేటి శివ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలో 2024/25 మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరంలో జరిగిన తెలంగాణ మాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు గత ఫిబ్రవరి మాసంలో జరిగిన పరీక్ష ఫలితాల్లో వలిగొండ బీబీనగర్‌లో గల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న జి.సౌమ్య 981, ఎం.ఉదయశ్రీ 964, ఎం.నందిని 963, కే.పావని 961, పి.సింధు శ్రీ 907, వి.ధరణి 901, బైపీసీలో కే.లక్ష్మి ప్రసన్న 980, జే.అశ్విని 977, ఏం.భవాని 976, సి.సరిత 953, తేజస్విని 946, ఎం.వైష్ణవి 922, ఏ.కావేరి 918, ఏ.తేజస్విని 917, మార్కులు సాధించాగ మొదటి సంవత్సరం ఎంపీసీలో 35 మందికి గాను 31 బైపీసీలో 34 మందికి గాను 25 మంది ఎంపీసీ ద్వితీయ సంవత్సరం 31 మంది గాను 23 మంది బైపీసీలో 29 గాను 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అంతేకాకుండా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో బైపిసి బి హారిక 464, ఎస్.లక్ష్మి ప్రసన్న 393, జి.శ్రీహర్ష 389, ఆర్.భార్గవి 383, ఎంపీసీ మొదటి సంవత్సరంలో జి.సుప్రియ 464, శ్రీవాణి 463, సృజన 461, మానస 458, కె.రజిని కుమారి 458, మధులత 458, మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కే.మాధవి తెలిపారు.

